సామాజిక సేవలు ప్రారంభించాలి

చేర్యాలలో సీఐని సన్మానిస్తున్న దేవీ స్నేహ యూత్ సభ్యులు

మర్మాములలో సీఐ, ఎస్సైలను సన్మానిస్తున్న దుర్గామాత ఉత్సవ నిర్వాహకులు

చేర్యాల, అక్టోబర్ 5 : యువజన సంఘాలు గణపతి, దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రారంభించాలని సీఐ శ్రీను కోరారు. పట్టణంలోని స్థానిక చావడి వద్ద దేవీ స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 22 ఏండ్లుగా నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సీఐ మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం సీఐకి శాలువా కప్పి నిర్వాహకులు సన్మానించారు.ఈ సందర్భంగా రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదానాన్ని సీఐ ప్రారంభించారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 5: గ్రామాల్లో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చేర్యాల సీఐ ఎల్. శ్రీను అన్నారు. మద్దూరు మండలంలోని మర్మాములలో దుర్గామాత మండపాన్ని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్‌తో కలిసి సీఐ సందర్శించారు. అనంతరం సీఐ శ్రీను, ఎస్సైలను నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలను నియంత్రించాలి

మాట్లాడుతున్న కొంగరి వెంకట్‌మావో

చేర్యాల, అక్టోబర్ 5 : నిత్యావసర ధరలను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో సీపీఎం మహాసభ పాల వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని, వీటిని నియంత్రించడంతో ప్రభుత్వం విఫలమైందన్నారు. చెరువులు నింపేందుకు కాల్వల నిర్మాణం చేపట్టాలని, పోతిరెడ్డిపల్లి నుంచి పెద్దరాజుపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గర్నపల్లి చంద్రాన్ని గ్రామశాఖ అధ్యక్షుడిగా, సోషల్ మీడియా బాధ్యుడిగా పాల వెంకటేశాన్ని ఎన్నుకున్నారు.సమావేశంలో నాయకులు గొర్రె శ్రీనివాస్, బోయిని మల్లేశం, కత్తుల నరసింహారెడ్డి, రమేశ్, నర్సింహులు, రాజు, కృష్ణమూర్తి, భూమయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను సంరక్షించాలి

మాట్లాడుతున్న ఎఫ్ఆర్‌వో వినాయక్

గజ్వేల్, అక్టోబర్ 5: భవిష్యత్ తరాల కోసం వన్యప్రాణులను సంరక్షించాలని గజ్వేల్ అటవీ రేంజ్ అధికారి వినాయక్ అన్నారు. శనివారం పట్టణంలో జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ రకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరూ ఇందులో పాలుపంచుకోవాలన్నారు. వన్యప్రాణులను సంరక్షించడంలో అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. జంతువులు, వృక్షాలను కాపాడుకోవాలని అప్పుడే మానవ మనుగడ ఉంటుందన్నారు. అంతకు ముందు కార్యాలయంలో దివంగత మాజీ కేంద్ర మంత్రి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి అర్జున్, సెక్షన్ అధికారులు పవన్‌కుమార్, బాలేశం, బీట్ అధికారులు కిశోర్, ప్రవీణ్, రాజు, సిబ్బంది స్వామి పాల్గొన్నారు.

వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

గజ్వేల్ ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న వీఆర్ఏల వారసులు

గజ్వేల్, అక్టోబర్ 5: గత ప్రభుత్వ హయాంలో జారీ చేసిన జీవో 81,85 ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 61ఏండ్ల పైబడిన 3739 మంది వీఆర్ఏ వారసులకు త్వరగా నియామక ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ శనివారం గజ్వేల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన వీఆర్ఏ వారసులు ఆర్డీవో బన్సీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం డివిజన్ అధ్యక్షుడు నీరుడి నర్సింహులు మాట్లాడుతూ గత కొన్నేండ్లు గ్రామాలు, రెవెన్యూ కార్యాలయాల్లో తమ సేవలను వినియోగించుకున్నారని, అందుకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం తమను ఉద్యోగంలో నియమించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో చంద్రం, శ్రీనివాస్, భిక్షపతి,వెంకటయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

వాణిజ్య పంటలపై రైతులు దృష్టి సారించాలి

కుందన్‌వానిపల్లిలో సాగుచేసిన కూరగాయ పంటలను పరిశీలిస్తున్న అధికారులు

అక్కన్నపేట, అక్టోబర్ 5: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ వాణిజ్య పంటలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయాధికారి రాధిక అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కుందన్ వానిపల్లి, గండిపల్లి రైతులకు కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల తోటల పెంపకంపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి రాధిక, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ మాట్లాడుతూ...స్వల్పకాల వ్యవధిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి, అధిక ఆదాయం వచ్చే పంటలపై దృష్టి సారించాలన్నారు. వరి, మొక్కజొన్న, పత్తి పంటలతో పాటు ఇతర పంటల సాగు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ రంగానికి అనుబంధంగా పాడి పరిశ్రమ, పుప్పుదినుసులు సాగు చేస్తే ఆర్థికంగా లాభాలు పొందుతారన్నారు. అంతకు ముందు కుందన్‌వానిపల్లిలో రైతులు సాగు చేసిన కూరగాయల పంటలను పరిశీలించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు నాగరాజు, నవీన్, డివిజన్ హార్టికల్చర్ అధికారి కౌసల్య, ఏవో నాగరాజు, ఏఈవోలు సంగీత, శ్రీలత , రైతులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్

బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మహేశ్

కొమురవెల్లి, అక్టోబర్ 5 : సీఎంఆర్ఎఫ్ పేదలకు అండగా ఉంటుందని బీఆర్ఎస్ నాయకుడు ఏర్పుల మహేశ్ అన్నారు. మండలంలోని లెనిన్‌నగర్‌కు చెందిన ములుగు నర్సింహులు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా బాధితుడికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.7,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు మాజీ మంత్రి హరీశ్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మచ్చేందర్, నర్సింహులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఉపాధిహామీ సామాజిక తనిఖీ

దుబ్బాకలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

దుబ్బాక, అక్టోబర్ 5: దుబ్బాక ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీలో ఏపీడీ బాలకృష్ణ పాల్గొన్నారు. ఇందులో పనుల వివరాలతో పాటు సిబ్బంది చేసిన పొరపాట్లు తదితర సమస్యలను నివేదికతో వివరించారు. పలు గ్రామాల్లో ఉపాధిహామీలో కూలీలకు చెల్లించే డబ్బులు, మొక్కల నాటే కార్యక్రమంలో అవకతవకలు జరిగినట్లు నిర్ధారించారు. మండలంలో మొత్తం రూ.75 వేలు జరిమాన, రూ.48 వేలు రికవరీకి ఆదేశించినట్లు ఎంపీడీవో భాస్కరాశర్మ తెలిపారు.

మిరుదొడ్డి: దేర్గాదేవీ అమ్మవారికి కుంకుమార్చన చేస్తున్న మహిళలు

సిద్దిపేట కమాన్ : మర్రి ఊడలతో ఏర్పాటు చేసిన మండపంలో దర్శనమిస్తున్న అమ్మవారు

అన్నపూర్ణ..సదాపూర్ణ

జిల్లా వ్యాప్తంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులు సమర్పించారు. కుంకుమార్చలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ,అక్టోబర్ 5 :

వర్గల్: వర్గల్ సరస్వతీమాతనను దర్శించుకుంటున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి, బాలుయాదవ్

కొండపాక: అన్నపూర్ణమాతగా కొలువుదీరిన మర్వడగ విజయదుర్గా

గజ్వేల్: గాజులతో మహంకాళి అమ్మవారి అలంకరణ

గజ్వేల్: లక్ష్మాపూర్‌లో అమ్మవారిని దర్శించుకున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

సిద్దిపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

రూ.2లక్షల పంటరుణమాఫీ చేయాలి

కొమురవెల్లి, అక్టోబర్ 5 : రైతులకు రూ.2లక్షల పంటరుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. శనివారం కొమురవెల్లి మండలం రాంసాగర్‌లో నీల భిక్షపతి, తాడూరు మల్లేశం అధ్యక్షతన సీపీఎంశాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్లబండి శశిధర్, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, బి.కృష్ణారెడ్డి, రాంగసార్ మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, తులే ఇస్తారి, శ్రీనివాస్, శోభ తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామికి నివాళి

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 5: పేదలకు న్యాయం చేసేందుకు నిరంతరం పోరాడిన కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి ఆశయాలకు అనుగుణంగా నడుచుకుందామని మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు నళిని దేవి, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండీ అయూబ్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చేర్యాలలో...

చేర్యాల, అక్టోబర్ 5 : మున్సిపల్ కార్యాలయంలో శనివారం గడ్డం వెంకటస్వామి జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా దివంగత మాజీ ఎంపీ వెంకటస్వామి చిత్రపటానికి చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నాచారంలో యువకుడు, మాత్‌పల్లిలో యువతి అదృశ్యం

వర్గల్, అక్టోబర్5: మండలంలోని నాచారం గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. గౌరారం ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తిప్పబోయిన సత్యనారాయణ(30)శుక్రవారం భార్యతో గొడవపెట్టుకొని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. శనివారం బంధువుల ఇండ్లల్లో వెతికినా అచూకీ తెలియలేదు. సత్యనారాయణ తల్లి ఎల్లమ్మ గౌరారం పీఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశారు.

మాత్‌పల్లిలో యువతి ..

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 5 : యువతి అదృశ్యమైన సంఘటన కుకునూరుపల్లి మండలం మాత్‌పల్లిలో చోటు చేసుకుంది. ఈ సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గత నెల 22న మాత్‌పల్లికి చెందిన చెరుపల్లి రాజలింగం ఆరోగ్యం బాగలేకపోవడంతో చికిత్స కోసం భార్యతో హైదరాబాద్ దవాఖానకు వెళ్లాడు. కుమారుడు, చిన్నకుమార్తె పని నిమిత్తం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చే సరికి పెద్ద కుమార్తె రాజేశ్వరి కనపడకపోవడంతో తండ్రికి ఫోన్ చేసి విషయం చెప్పారు. ఇంటికి చేరుకున్న రాజలింగం గ్రామంతో పాటు బంధువుల ఇండ్ల ల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. శనివారం కుకునూరుపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పద్మశాలీ విద్యార్థులకు ఆర్థికసాయం

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 5 : పద్మశాలీ విద్యార్థులు పట్టుదలతో ఉన్నతమైన చదువు చదివి ఆర్థికంగా ఎదగాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీశ్ పిలుపు నిచ్చారు.సిద్దిపేట జిల్లా పరిధిలో 2023-24 టెన్త్,ఇంటర్‌లో మెరిట్ సాధించిన 16 మంది విద్యార్థులకు దాతల సహకారంతో శనివారం రూ.లక్షా50వేలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు చక్రపాణి, బాలకృష్ణ, దేవేందర్, లక్ష్మయ్య, కృష్ణదయాసాగర్, భిక్షపతి, సంఘం ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, శ్రీధర్, వెంకన్న, గోనే మార్కండేయులు, పురేందర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు వికాస్‌గౌడ్

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 5: జాతీయ స్థాయి సబ్ జూనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు మద్దూరు గ్రామానికి చెందిన వికాస్‌గౌడ్ ఎంపికైనట్లు హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దామెర మల్లేశం తెలిపారు. ఇటీవల హనుమకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో వికాస్‌గౌడ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ తరపున వికాస్‌గౌడ్ ఆడుతున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వికాస్‌గౌడ్‌ను హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్‌గుప్తా, చైర్మన్ బొడిగం శ్రీనివాస్‌గౌడ్, సభ్యులు ఇంతియాజ్, మనోహర్, నర్సింహులు, పీడీ దామెర ప్రేమ్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

పారిశుధ్య కార్మికులకు బట్టల పంపిణీ

పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్న కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ బొడపట్ల ఐలం శివ

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 5 : కుకునూరుపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని బొబ్బాయిపల్లి, ముద్దాపూర్ గ్రామాల పారిశుధ్య కార్మికులకు బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకొని కుకునూరుపల్లి మాజీ సర్పంచ్ బొడపట్ల ఐలం శివ శనివారం సొంత ఖర్చులతో కొత్త బట్టలు పంపిణీ చేశారు.

9న నిరసన ప్రదర్శనలు

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 5 : ఎస్సీ వర్గీకరణ లేకుండా టీచర్ పోస్టులను భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే ..దేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ నిరసన ప్రదర్శనలకు పిలుపునిస్తున్నామని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు పరశురాములు అన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. త్యాగాలు చేసి పోరాటాం ద్వారా ఎస్సీ వర్గీకరణను సాధించుకుంటే ఆ ఫలాలను మాదిగలకు అందకుండా రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం తీరును నిరసిస్తూ 9న సిద్దిపేట అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు నల్ల జెండాలతో భారీ ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. నాయకులు రాజు, రమేశ్, పవన్‌కల్యాణ్,సంతోష్ పాల్గొన్నారు.

రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన సభకు తరలిరావాలి

హుస్నాబాద్, అక్టోబర్ 5: రాష్ట్ర రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరుగనున్న రెడ్డి ప్రజాప్రతినిధుల సన్మాన సభకు అధిక సంఖ్య లో తరలిరావాలని రెడ్డి జేఏసీ జిల్లా అధ్యక్షుడు అయిలేని మల్లికార్జున్‌రెడ్డి కోరారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, దేవేంద్రనగర్, రాములపల్లి, మహ్మదాపూర్, పోతారం(ఎస్), మీర్జాపూర్ గ్రామాల్లో జరిగిన రెడ్డి జేఏసీ సమావేశాల్లో ఆయన పాల్గొని ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రజలను, ప్రజాప్రతినిధులను ఐక్యం చేసేందుకే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎస్సీసెల్ నాయకులు

సిద్దిపేట, అక్టోబర్ 5 : ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా నియామకాలు చేపడుతామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు వర్గీకరణకు వ్యతిరేకంగా అడుగులు వేయడం ఏమిటని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బయ్యారం ఇస్తారి, దెబ్బేట శ్రీనివాస్ ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు ఏమైనా అడ్డంకులుంటే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పిన సీఎం ఇప్పుడు మాట తప్పడన్నారు. ఈ నెల 9న ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం నుంచి బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో యాదయ్య, కనకయ్య, నాగరాజు, పలువురు పాల్గొన్నారు.

ఆశవర్కర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ నిర్వహిస్తున్న ఆశవర్కర్లు

సిద్దిపేట, అక్టోబర్ 5 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశవర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందేనని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజూలా రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరామ్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బీఆర్టీయూ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆశవర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. బతుకమ్మ ఆడి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వేల గౌరవ వేతనం మాత్రమే తీసుకునే ఆశవర్కర్ల వేతనాన్ని రూ. 9 వేలకు పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రతి ఆశవర్కర్‌కు ఆరోగ్య బీమా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బీఆర్టీయూ నాయకులు మంచె నర్సింహులు, పిండి అరవింద్, శోభన్, బండారి నర్సింహులు, బాలు పాల్గొన్నారు.

90శాతం సర్వే పూర్తి

హుస్నాబాద్‌టౌన్: పట్టణంలోని 11వ వార్డులో సర్వేనిర్వహిస్తున్నఅధికారులు

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 5: హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డులో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డిజిటల్‌కార్డు సర్వే దాదాపు 90శాతం పూరైనట్లు హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి తెలిపారు. పట్టణంలో మూడురోజులుగా ఫ్యామిలీ డిజిటల్‌కార్డు సర్వే నిర్వహిస్తున్నారు. శనివారం కూడా అధికారుల బృందాలు ఈ సర్వేను నిర్వహించి సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న బృందాలతో ఆర్డీవో సమావేశమై ఎంతమేరకు సమాచారాన్ని సేకరించారనే విషయాన్ని తెలుసుకున్నారు. 11పవార్డులో 315కుటుంబాలకు కొత్తగా ఎన్నికటుంబాలు ఉన్నాయనే విషయాన్ని సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆర్డీవో సూచించారు. సర్వేలో మున్సిపల్‌కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

అలరించిన బతుకమ్మ సంబురాలు

హుస్నాబాద్‌లో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు

హుస్నాబాద్, అక్టోబర్ 5: హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు శనివారం అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు కళాశాల ఆవరణలోనే రంగురంగుల బతుకమ్మలు పేర్చి సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడారు. కళాశాల ప్రిన్సిపాల్ శోభాదేవి, ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారి దామెర కరుణాకర్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

కొండపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 5 : కొండపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని కుంటలో నిమజ్జనం చేశారు.

కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడిగా సంపత్‌రావు

హుస్నాబాద్, అక్టోబర్ 5: భారతీయ కిసాన్ సంఘ్ హుస్నాబాద్ మండల అధ్యక్షుడిగా మండలంలోని గాంధీనగర్‌కు చెందిన సంపత్‌రావు ఎన్నికైనట్లు ఆ సంఘం డివిజన్ ఇన్‌చార్జి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. శనివారం హుస్నాబాద్‌లో జరిగిన మండల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు చెప్పారు. మండల ప్రధాన కార్యదర్శిగా ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజేశ్వర్‌రావు, రాజిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా కత్తెర శ్రీనివాస్, ఐలేని రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా చిలుకూరి లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులుగా బద్దిపడగ శివారెడ్డి, గుండ్ల వెంకటేశం, తిరుపతిని ఎన్నుకున్నట్లు తెలిపారు.

గడ్డిమందు తాగి యువకుడి ఆత్మహత్య

మిరుదొడ్డి, అక్టోబర్ 5 : కడుపు నొప్పి భరించలేక గడ్డి మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్సై బి.పర శురాములు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సూకురి తరుణ్ (19) తండ్రి సూకురి నాగరాజు 16 ఏండ్ల కిందట మృతి చెందాడు. తల్లి రాణితో కలిసి ఇంటర్ చదువుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కడుపునొప్పి భరించలేక శనివారం ఉదయం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాక ఏరియా దవాఖానకు తరలించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

మిరుదొడ్డి మండలంలోని అందె గ్రామంలో గడ్డి మందుతాగి ఆత్మ హత్య చేసుకున్న సూకురి తరుణ్ కుటుంబాన్ని శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

కమిటీల నియామకం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 5 : అక్బర్‌పేట-భూంపల్లి మండల కేవీఎస్ అధ్యక్షుడిగా అభిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడి కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా అశోక్, సహాయ కార్యదర్శిగా దీపక్, సీఐటీయూ అధ్యక్షుడిగా ఎల్లం, సీఐటీయూ రైతు విభాగం అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ